సంపుటి : 18 సంచిక : 95
Vol : 18 Issue : 95

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, శనివారం 6 జూన్ 2026
Karimnagar, Saturday 6 June 2026

పేజీలు : 08 వెల రూ : 4-00

Pages : 08 Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859


## నాణ్యత విషయంలో రాజీపడొద్దు



- అంతర్జాతీయ ప్రమాణాలతో కాల్వల నిర్మాణం జరగాలి
- అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన

**పీపుల్స్‌డైరీ-నాగర్‌కర్నూల్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కలిగించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటనలో భాగంగా రెండో రోజు నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పనుల తీరును పరిశీలించి.. ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చేరుకుని, అక్కడ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోకి వెళ్లి ఈ ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన నార్లాపూర్

(మిగతా 2లో...)

- అంతరించే జీవాలకు అండగా భారతదేశం
- ప్రకృతి కన్నీటిని తుడిచే కర్తవ్య దీక్ష
- జంగలి ఒడిలో వికసిస్తున్న జీవాలు
- భారత అడవుల్లో భారీగా పెరుగుతున్న వన్యప్రాణులు

2వ పేజీలో..



## అడవుల గుండెలో ఆశల దీపం

### వన్యప్రాణి సంరక్షణలో విజయగాథ

- మున్ముందు యువత చేతిలో తమిళ రాజకీయాలు
- కొత్త రాజకీయ మేళవింపుకు నాంది
- కీలక మార్పు దిశగా అక్కడి రాజకీయాలు

## యువ యుగం!

2లో



## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస..



2లో

ముగ్గురు మృతి, పలు ఇళ్లకు నిప్పు

## హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లై ఓవర్

- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సిగ్నల్ ఫ్రీ జర్నీ
- కాటేదాన్ టు శంషాబాద్ రూట్‌లో....
- రూ.189.69 కోట్లతో.. ఏజెన్సీకి ఆమోదం

2వ పేజీలో..

## నకిలీ ఓట్లకు చెక్!

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్**

తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ కారణంగా దాదాపు 30 లక్షల మంది ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉందని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలోనే అత్యధికంగా సుమారు 29.6 లక్షల ఓట్లు ఇంకా అన్‌మ్యాప్‌డ్‌గా ఉన్నాయని, దీని ప్రభావం ఇక్కడే ఎక్కువగా ఉండబోతోందని తెలుస్తోంది.

మొత్తం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో హైదరాబాద్ జిల్లా వెనుకబడి ఉంది. అందుబాటులో

(మిగతా 2లో...)

■ **తెలంగాణ ఓటర్లకు అలర్ట్!**

- లక్షలాది ఓట్లు తొలగించే ఛాన్స్
- హైదరాబాద్‌లో అత్యధికంగా ఓట్లు పోయే అవకాశం
- మీ ఓటును చెక్ చేసుకోండి...
- అపోహలు వద్దంటున్న ఎన్నికల సంఘం



2వ పేజీలో..

## ధరణి నీడన భూ దగా!



- పట్టా భూములపై కబ్జా కోరలు
- పేద రైతు గుండెకోతకు జవాబెవరు?
- 'పచ్చిపాల' కుటుంబానికి దక్కని న్యాయం!
- 9.9 గుంటలు కొని.. ఎకరాలు నొక్కేస్తున్న కబ్జాదారు!
- రికార్డులు మార్చి ధరణిలో అక్రమ నమోదులు!
- న్యాయం జరగక బాధితుడి ఆత్మహత్యా యత్నం..
- అయినా కదలని రెవిన్యూ యంత్రాంగం!

# ధరణి నీడన 'భూ' దగా..

- పట్టా భూములపై కబ్జా కోరలు
- పేద రైతు గుండెకోతకు జవాబెవరు?
- 'పచ్చిపాల' కుటుంబానికి దక్కని న్యాయం!
- 9.9 గుంటలు కొని.. ఎకరాలు నొక్కేస్తున్న కబ్జాదారు!
- రికార్డులు మార్చి ధరణిలో అక్రమ నమోదులు!
- న్యాయం జరగక బాధితుడి ఆత్మహత్యా యత్నం..
- అయినా కదలని రెవిన్యూ యంత్రాంగం!

**పీపుల్స్‌డైరీ-కారేపల్లి :** ఏ అధికారికి చెప్పిన వారి బాధను తీర్చేవారు లేరు. గత నలభై ఏండ్లుగా సాగుచేస్తున్న భూమిని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని ఏ పెద్దల దెగ్గరికి అధికారులదగ్గరికి వెళ్లిన న్యాయం జరగక పోగ వీరి కుటుంబ సభ్యుల పై అక్రమ కేసులు పెడుతూ పట్టాదారు పచ్చిపాల భద్రయ్య ను మానసిక క్షోభకు గురిచేస్తున్నాడు.

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామంలో ఆ భూమికి సుదీర్ఘ చరిత్ర ఉంది.. పచ్చిపాల వారి తాత కాలం నుండి అభూమిని నమ్ముకొని సాగుచేస్తున్న పచ్చిపాల సమయ్య వారి వారసులు 1962 నుండి ఆ పేద కుటుంబమే దానిపై చెమటోడ్చి సాగు చేస్తున్న వారికి అప్పటి తహశీల్దార్ స్వయంగా ధృవీకరించి '38ఈ' పట్టా ఇచ్చారు. చట్ట ప్రకారం ఈ భూముల క్రయవిక్రయాలు పూర్తిగా నిషిద్ధం, చెల్లవు! కానీ, అధికార బలం, అంగబలం ఉన్న ఒక అక్రమార్కుడి కన్ను ఆ భూమిపై పడింది. లోపాయికారీ ఒప్పందాలు, తప్పుడు పత్రాలతో రికార్డులను మాయం చేసి, ఆ పేద కుటుంబం నోట్లో మట్టి కొట్టేందుకు తెగబడ్డాడు. పచ్చిపాల కుటుంబానికి చెందిన వారసత్వ భూమిపై జరుగుతున్న బహిరంగ భూకబ్జా పర్వమిది!

### ఆస్తి ఎంత? కబ్జాదారుడి మాయాజాలం ఎంత?

బాధితుల కథనం ప్రకారం.. పచ్చిపాల సోమయ్య తండ్రి గురువయ్య పేరు మీద సర్వే నంబర్ 548/37/అ/1 లో 24 కుంటల భూమి ఉంది. వారసత్వంగా పచ్చిపాల వారసులైన ముగ్గురికి కలిపి మొత్తం 3 ఎకరాల 24 కుంటల భూమి సంక్రమించింది. అయితే, కబ్జాదారుడు ముగ్గురి దగ్గర కొనుగోలు చేసింది కేవలం 9.9 కుంటల భూమి మాత్రమేనని భద్రయ్య అంటున్నారు. కబ్జాదారు కొన్నది 9.9 కుంటలైతే.. ప్రస్తుతం అతని కబ్జాలో ఉన్న భూమి ఎంత? అతను అక్రమంగా అనుభవిస్తున్న భూమి ఎంతో తేల్చడానికి రెవిన్యూ అధికారుల 'మామూళ్ల' అంధత్వం అడ్డు వస్తోందా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

### ధరణి పుణ్యమా.. అక్రమార్కుల రాజ్యమా?

గతంలో కారేపల్లిలో తహశీల్దార్ గా పనిచేసిన అధికారి పచ్చిపాల భద్రయ్య కు నిర్ధారించిన పట్టా కాస్తా, ధరణి పోర్టల్ వచ్చేసరికి తలకిందులయ్యాయి. కబ్జాదారుడు తన పలుకుబడితో పట్టాదారుల పేర్లు మార్చేసి, ధరణిలో అక్రమంగా పేర్లు నమోదు చేయించుకున్నాడు. అక్రమంగా పట్టాలు పొందిన సదరు వ్యక్తులు కబ్జాదారునికి ఏమవుతారో అధికారులకే తెలియాలి. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టిస్తూ, అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ ఈ భూబకాసురుడు చక్రం తిప్పుతున్నాడు.

భూమిని కాపాడుకోవడానికి పచ్చిపాల భద్రయ్య చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. గతంలో కబ్జాదారుడి ఆగడాలు భరించలేక భద్రయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అప్పట్లో పోలీసులు కబ్జా దారుని పై కేసు కూడా నమోదు చేశారు. ఆ సమయంలో సమాజంలో ఉన్న పెద్దల సమక్షంలో పంచాయితీ జరపగ.. "ఇకపై వీరి భూమి జోలికి రాను" అని అంగీకరించిన కబ్జాదారుడు, ఆ అంగీకార పత్రంపై కూడా తప్పుడు సంతకాలు చేసి పెద్దలనే మోసం చేసిన ఘనుడు!

### సర్వే అధికారుల తప్పుడు నివేదిక.. నేడు కోర్టు మెట్లు!

కమిషన్ ద్వారా తన భూమిని సర్వే చేయించాలని కబ్జాదారుడు కోరగా, జిల్లా సర్వే అధికారులు క్షేత్రస్థాయికి వచ్చారు. అయితే అధికారులపై ఒత్తిడి తెచ్చి వారు తప్పుడు నివేదిక ఇచ్చేలా మేనేజ్ చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. అందుకే ఈ సర్వే నివేదికపై పట్టాదారుడైన భద్రయ్య సంతకం చేయలేదు.

### జామాయిల్ మొక్కలు పీకేసి.. పామాయిల్ తో దౌర్జన్యం!

భూమిని ఎలాగైనా గుంజుకోవాలనే కక్షతో, తాజాగా కబ్జాదారుడు పట్టాదారు భూమిలోకి చొరబడి, అందులో ఉన్న జామాయిల్ మొక్కలను రాత్రికి రాత్రే పీకించివేసిన కబ్జాదారుడు. నా పట్టభూమిలో జమయిల్ మొక్కలు పికినారని దీనిపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేయగా విచారించిన అధికారులు కబ్జా దారునిపై అతని మద్దతు దారులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన పోలీసులు.

### బాధితుల డిమాండ్:

"1962 నుండి సాగు చేసుకుంటున్న మా భూమిని అంగబలం, అర్థబలంతో లాక్కుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, రికార్డులను పరిశీలించి, కబ్జాదారుడి అక్రమ పట్టాలను రద్దు చేయాలి. మా కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించి, మా భూమి మాకు దక్కేలా చూడాలి" అని పచ్చిపాల భద్రయ్య కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.

# అడవుల గుండెలో ఆశల దీపం

- వన్యప్రాణి సంరక్షణలో విజయగాథ
- అంతరించే జీవాలకు అండగా భారతదేశం
- ప్రకృతి కన్నీటిని తుడిచే కర్తవ్య దీక్ష
- జంగలి ఒడిలో వికసిస్తున్న జీవాలు
- భారత అడవుల్లో భారీగా పెరుగుతున్న వన్యప్రాణులు

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, అనేక దేశాల్లో వన్యప్రాణుల ఉనికి అంతరించిపోతున్న తరుణంలో.. భారతదేశం మాత్రం ఈ విభాగంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఎక్స్ (ట్విటర్) వేదికగా దేశీయ వన్యప్రాణి సంరక్షణ విజయగాథలను అధికారిక గణాంకాలతో పంచుకున్నారు. భారతదేశంలో పులులు, ఆసియా సింహాలు, మంచు చిరుతలు (స్నో లెపార్డ్స్) ఏనుగుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు ఊహించని రీతిలో విజయవంతమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన సంరక్షణ కార్యక్రమం 'ప్రాజెక్ట్ టైగర్' (1973లో ప్రారంభం) దేశంలో సరికొత్త చరిత్రను లిఖించింది.

దేశంలో పులుల సంఖ్య 2014లో 2,226 ఉండగా, అది 2022 నాటికి ఏకంగా 3,682 కి పెరిగింది. ఇది 65 శాతం భారీ వృద్ధిని సూచిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అడవుల్లో ఉన్న మొత్తం వన్యపులుల జనాభాలో 70 శాతం పులులకు భారతదేశమే ఏకైక నిలయంగా మారింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 58 టైగర్ రిజర్వ్‌లు పులుల ఆవాసాలను సురక్షితం చేస్తూ వాటి భవిష్యత్తుకు భరోసానిస్తున్నాయి. యాంటీ-పోచింగ్ (వేట నిరోధక) నెట్‌వర్క్, కెమెరా ట్రాప్‌లు, అత్యాధునిక డేటా టెక్నాలజీ ఆధారిత నిఘా, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఈ విజయానికి ముఖ్య కారణాలుగా నిలిచాయి.

ఆసియా సింహాల జనాభా 32% వృద్ధి గుజరాత్‌లో అంతరించిపోతున్న ఆసియా సింహాల సంరక్షణ కోసం చేపట్టిన 'ప్రాజెక్ట్ లయన్' అద్భుత ఫలితాలను ఇచ్చింది.

జనాభా విస్తరణ: 2020లో 674 గా ఉన్న సింహాల సంఖ్య, 2025 నాటికి 891 కి చేరుకుని, 32 శాతం వృద్ధిని నమోదు చేసింది. సింహాలకు రెండో ఇల్లు 'బర్దా': సింహాల దీర్ఘకాలిక భద్రతను పటిష్టం చేసేందుకు గుజరాత్‌లోని 'బర్దా' వన్యప్రాణి అభయారణ్యాన్ని ఆసియా సింహాలకు రెండవ నిలయంగా విజయవంతంగా అభివృద్ధి చేశారు. స్థానిక సమాజాలతో భాగస్వామ్యం, ఆవాసాల విస్తరణ ద్వారా సింహాల మనుగడకు అత్యంత సురక్షితమైన వాతావరణాన్ని కల్పించారు.

### హిమాలయాల 'రహస్య నిగూఢ' జీవుల లెక్కింపు

హిమాలయ పర్వత శ్రేణుల్లో జీవించే అత్యంత అరుదైన మంచు చిరుతల సంరక్షణలో భారత్ ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అత్యంత శాస్త్రీయ పద్ధతిలో మంచు చిరుతల జనాభాను అంచనా వేశారు. ఈ సర్వే ద్వారా దేశంలో ప్రస్తుతం 718 మంచు చిరుతలు ఉన్నట్లు వెల్లడైంది. మంచు చిరుతల సంరక్షణను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎస్పీఏఐ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి, హిమాలయ పర్యావరణ వ్యవస్థ రక్షణకు సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేసింది.

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, అడవుల నరికివేతతో వన్యప్రాణులు అంతరించిపోతుంటే.. భారతదేశం మాత్రం అత్యాధునిక శాస్త్ర సాంకేతికతను, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని ఉపయోగించుకుంటూ వన్యప్రాణులు స్వేచ్ఛగా, సురక్షితంగా వృద్ధి చెందేలా చూస్తోందని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ గర్వంగా ప్రకటించారు.



# నకిలీ ఓట్లకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న గణాంకాల ప్రకారం, హైదరాబాద్‌లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 46.79 లక్షల మంది ఓటర్లు ఉండగా, వారిలో కేవలం 17.17 లక్షల (సుమారు 36.7శాతం) మంది మాత్రమే విజయవంతంగా మ్యాప్ చేయబడ్డారు. మిగిలిన దాదాపు 29.6 లక్షల మంది ఓటర్లు ఇంకా అన్‌మ్యాప్‌డ్‌గా అంటే.. చిరునామా లేదా గుర్తింపు స్పష్టత లేనివిగా మిగిలిపోయారు. ఈ భారీ వ్యత్యాసం వల్లే హైదరాబాద్‌లో ఓట్ల తొలగింపు ప్రక్రియ పెద్ద ఎత్తున సాగే అవకాశం కనిపిస్తోంది.

ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ భారీ సంఖ్యలో ఓట్లు తొలగింపునకు గురికావడానికి కొన్ని సాంకేతిక, క్షేత్రస్థాయి కారణాలు ఉన్నాయి:



నకిలీ, డ్యూప్లికేట్ ఓట్లు: ఒకే వ్యక్తి పేరు రెండు లేదా అంతకంటే ఎక్కువ నియోజకవర్గాలలో ఉండటం.

ఫోటోల పోలికలు: ఒకే ఫోటోను ఉపయోగించి వేర్వేరు పేర్లతో లేదా వివరాలతో ఓటు హక్కు పొందడం.

వలసలు, మరణాలు: ఎన్నో ఏళ్లుగా ఇళ్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, లేదా మరణించిన వారి పేర్లు ఇప్పటికీ పాత జాబితాలోనే కొనసాగుతుండటం.

అధికారులు, రాజకీయ పార్టీల అలర్ట్: ఈ భారీ ఓట్ల తొలగింపు వార్తలతో అటు ఓటర్లలో ఆందోళన మొదలవ్వగా, ఇటు రాజకీయ పార్టీలు కూడా అలర్ట్ అయ్యాయి. తమ ఓటు బ్యాంకు దెబ్బతినకుండా చూసుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం వంటి ప్రధాన పార్టీలు హైదరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేస్తున్నాయి.

మరోవైపు ఎన్నికల అధికారులు స్పందిస్తూ.. ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బూత్ స్థాయి అధికారులు (దీూా) ఇంటింటికీ వచ్చి ధృవీకరించుకున్న తర్వాతే, నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి ఓట్లను తొలగిస్తారని తెలిపారు. పొరపాటున ఓట్లు తొలగించబడినా తిరిగి నమోదు చేసుకునేందుకు ఫారమ్-6 అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎవరికి వారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ లేదా అధికారిక పోర్టల్ ద్వారా తమ ఓటు స్థితిని చెక్ చేసుకోవడం ఉత్తమం.

# హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లై ఓవర్

- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సిగ్నల్ ఫ్రీ జర్నీ
- కాటేదాన్ టు శంషాబాద్ రూట్‌లో....
- రూ.189.69 కోట్లతో.. ఏజెన్సీకి ఆమోదం

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.. అందుకు తగిన విధంగా మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించింది. ముఖ్యంగా నగరంలో రోజు, రోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. భాగ్యనగరంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవేలను నిర్మిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్ (బై డైరెక్షనల్ గ్రేడ్ సెపరేటర్) నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాటేదాన్ టు శంషాబాద్ రోడ్ వయా మైలార్‌దేవ్‌పల్లి మీదుగా ఆరు లేన్ల ఈ ఫ్లైఓవర్ ప్లాన్ చేసింది. మొత్తం రూ. 189.68 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ పూర్తికాగా.. తాజాగా ఏజెన్సీ ఎంపికకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



తెలంగాణ ప్రభుత్వం హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటీవ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)లో భాగంగా ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు సాగించేలా ఈ నిర్ణయం తీసుకుంది. కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌వైపు రాకపోకలు సాగించేవారితో పాటుగా, స్థానికంగా ఉండే ట్రాఫిక్‌తో పాటుగా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఈ కారణంగానే తరచూ ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కోసం ఈ వంతెన ప్లాన్ చేశారు.

# యువ యుగం...!

- ముమ్మందు యువత చేతిలో తమిళ రాజకీయాలు
- కొత్త రాజకీయ మేళవింపుకు నాంది
- కీలక మార్పు దిశగా అక్కడి రాజకీయాలు

**పీపుల్స్‌డైరీ-చెన్నై :** తమిళనాడు రాజకీయాలు తమ చరిత్రలోనే అత్యంత కీలకమైన మార్పు దశను ఎదుర్కొంటున్నాయి. దాదాపు ఐదు దశాబ్దాలుగా ద్రవిడ మున్నేట్ర కళగం, అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం అనే రెండు ప్రధాన రాజకీయ ధ్రువాల చుట్టూ తిరిగిన రాజకీయ వేదిక ఇప్పుడు కొత్త తరానికి మార్గం సుగమం చేస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో యువ నాయకత్వం ప్రధాన చర్చగా మారుతున్న వేళ సీఎం విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్, మాజీ పోలీసు అధికారి అన్నామలై అనే ముగ్గురు నేతలు భవిష్యత్ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తులుగా ఎదుగుతున్నారు. విభిన్న సిద్ధాంతాలు, వేర్వేరు రాజకీయ ప్రయాణాలు, భిన్నమైన ప్రజా ఆకర్షణతో ముందుకు వస్తున్న ఈ నేతలు తమిళ రాజకీయాలకు కొత్త రూపురేఖలు ఇవ్వనున్నారనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది.

### ద్రవిడ వారసత్వానికి ప్రతినిధిగా ఉదయనిధి

ద్రవిడ మున్నేట్ర కళగం తదుపరి తరం నాయకుడిగా ఎదుగుతున్న ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రులు కరుణానిధి, ఎంకే స్టాలిన్ రాజకీయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఆయన.. సామాజిక న్యాయం, రాష్ట్ర హక్కులు, ద్రవిడ సిద్ధాంతాలను ప్రధాన అజెండాగా కొనసాగిస్తున్నారు. పార్టీకి ఉన్న బలమైన సంస్థాగత నిర్మాణం, సంప్రదాయ ఓటు బ్యాంకు, అధికారంలో ఉండటం వంటి అంశాలు ఆయనకు ప్రధాన బలాలుగా నిలుస్తున్నాయి. యువతతో సులభంగా కలిసిపోయే స్వభావం, పార్టీ కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కూడా ఆయన రాజకీయ ప్రయాణానికి తోడ్పడుతున్నాయి.

### ప్రజాదరణను రాజకీయ శక్తిగా మార్చిన విజయ్

తమిళ సినీ రంగంలో అగ్రస్థానంలో ఉన్న విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. తన రాజకీయ పార్టీ ద్వారా ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందు ఉంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని కైవశం చేసుకున్నారు. సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం, మత సామరస్యం వంటి అంశాలను ప్రాధాన్యంగా ప్రస్తావిస్తున్న విజయ్, సంప్రదాయ రాజకీయాలకు భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తున్నారు. కోట్లాది అభిమానులు, యువతలో ఉన్న విశేష ఆదరణ, రాజకీయ వివాదాలకు దూరంగా ఉన్న కొత్త నాయకుడనే భావన ఆయనకు ప్రత్యేక బలంగా మారింది.

### కొత్త రాజకీయ సంస్కృతికి ప్రతీకగా అన్నామలై

మాజీ పోలీసు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలై తాజాగా తన కొత్త రాజకీయ ఉద్యమాన్ని ప్రకటించడం తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రతిభ ఆధారిత నాయకత్వానికి మద్దతుగా ఆయన తన రాజకీయ కార్యాచరణను రూపొందిస్తున్నారు. అవినీతి వ్యతిరేక పోరాటం, పరిపాలనా సంస్కరణలు, యువత భాగస్వామ్యం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్న అన్నామలై చదువుకున్న యువతలో గణనీయమైన ఆదరణ పొందుతున్నారు. ఘాటైన ప్రసంగాలు, ప్రభుత్వ విధానాలపై విమర్శనాత్మక వైఖరి, పరిపాలనా అనుభవం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. రాజకీయాల్లో శాశ్వత నాయకత్వానికి ముగింపు పలికి, బాధ్యతాయుత ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆలోచనతో ఆయన ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.




ఉదయనిధి స్టాలిన్ ద్రవిడ రాజకీయ వారసత్వానికి ప్రతినిధిగా నిలుస్తుండగా, విజయ్ ప్రజాదరణ ఆధారిత ప్రత్యామ్నాయ రాజకీయాలకు సంకేతంగా కనిపిస్తున్నారు. మరోవైపు అన్నామలై వ్యవస్థాపక మార్పులు, అవినీతి వ్యతిరేక రాజకీయాలకు ప్రతీకగా ఎదుగుతున్నారు. ఈ ముగ్గురు యువ నాయకులు ఒకే కాలంలో రాజకీయ రంగంలో ప్రధాన పాత్ర పోషించడం తమిళనాడు రాజకీయాలకు కొత్త దిశను సూచిస్తోంది.



# నాణ్యత విషయంలో రాజీపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా వీక్షించారు. పనులు ఎంతవరకు వచ్చాయి, ఇంకా ఎంత శ్రమ అవసరమవుతుందనే విషయాలను మ్యాపుల ద్వారా తెలుసుకున్నారు.

### మంత్రులు, అధికారులతో కలిసి సీఎం సమీక్ష

ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ శాసనసభ్యులు వాకాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. మంత్రుల బృందంతో కలిసి కాలువల నిర్మాణ ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. పనుల్లో ఎదురవుతున్న సాంకేతిక, భూసేకరణ ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. నాణ్యతలో రాజీ పడొద్దు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు ప్రాంతానికి సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. పనుల వేగం పెంచే క్రమంలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని, అంతర్జాతీయ ప్రమాణాలతో కాలువల నిర్మాణం జరగాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. పాలమూరు వలసల కష్టాలను తీర్చే వరకు ఈ ప్రాజెక్టు పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస..

## ముగ్గురు మృతి, పలు ఇళ్లకు నిప్పు



పీపుల్స్‌డైరీ-ఇంఫాల్: మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. సాయుధ దుండగులు ఒక గ్రామంపై దాడి చేశారు. పలువురిపై కాల్పులు జరిపారు. పలు ఇళ్లకు నిప్పంటించారు. దుండగుల కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నాయి. కాంగ్‌పోక్పి జిల్లాలో న్యూ కీథెల్మాన్బి ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 4.10 గంటల సమయంలో సాయుధులైన దుండగులు లోయిబోల్ గ్రామంపై దాడి చేశారు. సాయుధ మిలిటెంట్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలు ఇళ్లకు వారు నిప్పంటించగా అవి కాలి బూడిదయ్యాయి. ఈ సంఘటనతో ఆ గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. గ్రామంపై దాడి చేసిన సాయుధ మిలిటెంట్లను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభావిత ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో అక్కడి పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్ట్

**గణపురం, జూన్ 5 (పీపుల్స్‌డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ (ఎం) పోలీస్ స్టేషన్ పరిధిలో అదనపు కట్నం వేధింపులు, గృహహింస కారణంగా ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఈ కేసులో మహిళ భర్తను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఎస్ఐ బి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... ఘనపూర్ (ఎం) గ్రామానికి చెందిన కోలెపాక ఏ బీరెల్లి కావ్య శ్రీ అలియాస్ రజిత (మృతురాలు) జూన్ 4న అనుమానాస్పద పరిస్థితుల్లో పురుగుమందు సేవించి మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి సోదరుడు బీరెల్లి సురేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, మృతురాలి భర్త కోలేపాక శంకర్ (40) తరచూ మద్యం సేవించి ఇంట్లో గొడవలు చేయడంతో పాటు అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడేవాడని ఆరోపించారు. అంతేకాకుండా శారీరకంగా, మానసికంగా హింసించడంతో కావ్య శ్రీ తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, సేకరించిన ఆధారాల మేరకు నిందితుడు కోలేపాక శంకర్‌ను జూన్ 5న అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని న్యాయస్థానంలో హాజరుపరచినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 85, 108తో పాటు డౌరీ నిషేధ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కేసుకు సంబంధించిన మరింత దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.



# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**హసన్‌పర్తి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ, 1973 సంవత్సరం నుంచి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి ప్రసాదిత వనరులను మానవుడు విచ్చల విడిగా వినియోగించడం వల్ల పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, దీనివల్ల జీవవైవిధ్యం దెబ్బతిని భూమిపై ఉన్న సమస్త జీవరాశులకు ముప్పు ఏర్పడుతోంద న్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం" అనే సందేశంతో ఈ ఏడాది పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలోని పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా మొక్కల నాటకం, నీటి సంరక్షణ, ఇంధన పొదుపు, చెరువుల పరిరక్షణ, మట్టి వినాయక విగ్రహాల తయారీ మరియు ఉచిత పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులను అందుకున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు వివాహాలు, శుభకార్యాలలో వినియోగించే ప్లాస్టిక్ సామగ్రికి ప్రత్యామ్నాయంగా పాఠశాలలో "స్టీల్ బ్యాంక్"ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీ స్థాయిలో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకుంటుండటం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఎ. వెంకట్, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, సి. హెచ్. సంధ్య, వై. అరుణ, జి. సంధ్య, సరిత, సి. హెచ్. సుచిత్ర, కె. లావణ్య, జి. దేవిక, భవాని, సుధారాణి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణకు శాఖల సమన్వయం కీలకం

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.**

**భూపాలపల్లి జూన్ 05 పీపుల్స్ డైరీ :** మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాస సేవలు అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారి ఆధ్వర్యంలో భరోసా కార్యక్రమానికి సంబంధించి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మహిళలు మరియు చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో బాధితులకు వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు అవసరమైన సేవల కల్పన, రిఫరల్ వ్యవస్థ బలోపేతం, సంక్షేమ కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగు పరచాలని సూచించారు. అదేవిధంగా బాధితులకు ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందించే దిశగా భరోసా కేంద్రాల పాత్రను మరింత సమర్థవం తంగా నిర్వహించాలని, కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తించాలని సమావేశంలో సూచిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఐసీపీస్ అధికా రులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు, ఉ జేజేబి సభ్యులు, డి ఎల్ ఎస్ ఏ, ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ ఈ ఆర్ పి ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు మరియు భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, మరియు భూపాలపల్లి జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు - మంత్రి సీతక్క




**ఏటూరు నాగారం జూన్ 5 ( పీపుల్స్ డైరీ) :** పచ్చని ఆహ్లాదకరమైన జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెట్లను నాటాలి, చెట్లతోనే మానవ మనుగడ ప్రకృతి పచ్చదనం ప్రాణావాయువు, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలనీ మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ములుగు జిల్లాలో దట్టమైన అటవీ ప్రాంతాలు ఉన్నాయని, పచ్చని జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తి పై ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. చెట్లతోనే మానవ మనుగడ కొనసాగుతుందని, పకృతి, పచ్చదనం ప్రాణవాయువు అని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల ఏకో పార్క్‌లో కాళేశ్వరం జోన్ ముఖ్య అటవీ సంరక్షణాధికారి బి.ప్రభాకర్, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అటవీశాఖ అధికారి వికాస్ మీనా, ఐటీడీఏ పీవో లెనిన్ ఉత్సల్ టోప్పోలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ పచ్చని చెట్లను చూస్తే ప్రతి ఒక్కరికి ఆనందం కలుగుతుందని, పలు రకాల చెట్లు మానవునికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. కొందరు తమ స్వార్థం కోసం విచ్చలవిడిగా చెట్లు నరకడం వలన దట్టమైన అటవీ ప్రాంతాలు ఎడారి ప్రాంతాలుగా మారి మానవ మనుగడకే ముప్పు ఏర్పడబోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడి లేనివిధంగా ములుగు నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64 శాతం అటవీ ప్రాంతాలు ఉన్నాయని, అడవులు ఉండటం వలన కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా వెలిగిపోతున్నదని, ఇక్కడి ప్రాంతంలో దట్టమైన అడవులతో పాటు దేవాలయాలు, సరస్సులు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు గ్రామ సర్పంచులతో సమన్వయం చేసుకొని అడవులను కాపాడుకోవాలని, అవసరమైన పక్షంలో గతంలో మాదిరిగా అటవీ సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రోడ్లకు సమీపంలో కాకుండా కొంత దూరంలో మొక్కలు నాటాలని అన్నారు. ఇప్పపువు చెట్లతో ఎన్నో లాభాలు ఉన్నాయని ఇప్పటికే లడ్లను తయారు చేస్తున్నారని, ఇప్పపూతో చేసిన మద్యానికి ఇతర రాష్ట్రాలలో లక్షల రూపాయల విలువ ఉందని, ఇప్పపుతో చేసిన తినుబన్నారాలను తీసుకుంటే ప్రతి ఒక్కరికి విటమిన్ సి తో పాటు ఎర్ర రక్త కణాలు పెరుగుతాయని తెలిపారు. రానున్న రోజులలో ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి చెట్లను పెంచాలని తెలిపారు. అనంతరం అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి, అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన చిత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# నిజామాబాద్ జీజీహెచ్‌లో తొలి విజయవంతమైన పీటీసీఏ (స్టెంట్) చికిత్స

- **డా. సందీప్, డా. గోపీకృష్ణ, డా. రవికిరణ్‌ల బృందం విజయవంతంగా పీటీసీఏ (PTCA) మరియు స్టెంట్ అమరిక నిర్వహించింది.**



**నిజామాబాద్, జూన్, 05(పీపుల్స్ డైరీ):** ప్లాస్టిక్ సర్జరీ విభాగంలోనూ తొలి పునర్నిర్మాణ శస్త్రచికిత్సల విజయాలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), నిజామాబాద్‌లో అత్యాధునిక వైద్య సేవలు మరో కీలక మైలురాయిని చేరుకున్నాయి. కార్డియాలజీ మరియు ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో తొలిసారిగా నిర్వహించిన క్లిష్టమైన వైద్య, శస్త్రచికిత్సా ప్రక్రియలు విజయవంతమై ఆసుపత్రి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయి. బురాజీ (65 సంవత్సరాలు), పురుషుడు, గత మంగళవారం రాత్రి 10 గంటలకు తీవ్రమైన ఛాతినొప్పితో జీజీహెచ్‌కు వచ్చారు. వైద్యులు పరీక్షించి ఆయనకు అక్యూట్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ (Acute Myocardial Infarction – గుండెపోటు) వచ్చినట్లు నిర్ధారించారు. వెంటనే కార్డియాలజీ బృందం థ్రాంబోలైసిస్ చేసి రోగిని స్థిరీకరించింది. తదుపరి గురువారం నిర్వహించిన యాంజియోగ్రామ్‌లో రైట్ కరోనరీ ఆర్టరీ (RCA)లో తీవ్రమైన బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కార్డియాలజీ విభాగ వైద్యులు డా. సందీప్, డా. గోపీకృష్ణ, డా. రవికిరణ్‌ల బృందం విజయవంతంగా పీటీసీఏ (PTCA) మరియు స్టెంట్ అమరిక నిర్వహించింది. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. జీజీహెచ్‌లోని క్యాథ్‌ల్యాబ్‌లో మే 16న తొలి యాంజియోగ్రామ్ నిర్వహించగా, కేవలం 20 రోజుల వ్యవధిలోనే తొలి పీటీసీఏ (స్టెంట్) ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం ఆసుపత్రి చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. బి.వి. నాగమోహన్, డిప్యూటీ సూపరి ంటెండెంట్ డా. రాములు కార్డియాలజీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సుపత్రి అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అందిస్తున్న సహకారం వల్లే ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని వారు తెలిపారు. అదేవిధంగా జనరల్ సర్జరీ విభాగాధిపతి డా. విజయ్ కుమార్ నాయకత్వాన్ని, ప్లాస్టిక్ సర్జన్ డా. శివాని సేవలను కూడా వారు ప్రశంసించారు. గాంధారి మండలానికి చెందినలచ్చువ్వ (45 సంవత్సరాలు) అనే మహిళకు ముఖంపై ఏర్పడిన బేసల్ సెల్ కార్సినోమా వ్యాధికి సంబంధించి అత్యంత క్లిష్టమైన మస్టార్డే చీక్ రొటేషన్ ఫ్లాప్ రీకన్‌స్ట్రక్షన్ శస్త్రచికిత్సను డా. శివాని విజయవంతంగా నిర్వహించారు. ఇది జీజీహెచ్‌లో ప్లాస్టిక్ సర్జరీ విభాగం చేపట్టిన తొలి ప్రధాన పునర్నిర్మాణ శస్త్రచికిత్సగా నిలిచింది. అలాగే మమత (38 సంవత్సరాలు) అనే మహిళకు కుడి కాలులో దీర్ఘకాలంగా మానని గాయానికి స్కిన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆమె ఆరోగ్యాన్ని మెరుగుపరిచారు. జీజీహెచ్ నిజామాబాద్‌లో కార్డియాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల జిల్లా ప్రజలకు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతోందని అధికారులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సకాలంలో, అత్యాధునిక వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి.

# తెలంగాణ ఉద్యమకారుల కేసుల వివరాలు అందించాలి

**సీఐ మహేందర్‌కు వినతిపత్రం**




**హసన్‌పర్తి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఉద్యమకారులకు సంబంధించిన కేసుల వివరాలు అందించాలని కోరుతూ హసన్‌పర్తి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీకి హసన్‌పర్తి మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు, బైండోవర్ కేసుల వివరాలు, ఉద్యమ సమయంలో జరిగిన ఆత్మహత్యలు, ఆత్మబలిదానాలకు సంబంధించిన వివరాలు సమర్పించాల్సి ఉందని తెలిపారు. అందువల్ల హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసులు మరియు ఇతర సంబంధిత వివరాలను అందించాలని సీఐ మహేందర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ హసన్‌పర్తి చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్, ది కొండ భిక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా..**



**హుజురాబాద్, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "ఏక్ పేడ్ మా కే నామ్" (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, బోరగాల సారయ్య, ఆవుల సదయ్య, కోలుగూరి అనిల్, నీలం రవీందర్, పురాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటే కార్యక్రమం



**హుజురాబాద్, జూన్ 5: (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాలకు మనం అందించే గొప్ప నిధి స్వచ్ఛమైన, హరిత పర్యావరణమే" అని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతం తో మేక మృతి



**వీణవంక జూన్ 05( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని కొండపాక గ్రామంలో బస్ స్టాండ్ పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ బుడ్డి కి ఉన్న ఎర్త్ వైర్ కు వర్షం కారణంగా పవర్ పాస్ అయి కలువల భాస్కర్ మేకల కస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ వైర్ తగిలి మ్యాక మృతి చెందినట్లు మ్యాకల కాపరి కలువల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వారు గమనించి మ్యాక వద్దకు మ్యాకల కాపరిని వెళ్ళనీయకుండా చూసి కరంట్ వారికి ఫోన్ చేసి కరంట్ బంద్ చేసిన తరువాత వారు విద్యుత్ సరఫరా నిలిపి వేసి మ్యాకను పక్కకు లాగారు మ్యాక ధర సుమారు 18.000 రూపాయల విలువ ఉంటుంది అని అన్నారు. ప్రభుత్వం ఆదుకొని సహాయం చేయాలని మ్యాకల కాపరి ఆవేదన వ్యక్తం చేశారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బేతిగల్ లో మొక్కలు నాటిన మహికో టీమ్



**వీణవంక జూన్ 05( పీపుల్స్ డైరీ) :** మండలంలోని బేతిగల్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మహికో టీమ్ భారీ మొక్కల పెంపకం కార్యక్రమం నిర్వహించారు. ఈ హరిత విప్లవ కార్యక్రమంలో మాహికో సంస్థకు చెందిన ముఖ్య ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాహికో టీం ప్రతినిధులు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని రక్షించి పెద్దవి చేయాలని పిలుపునిచ్చారు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా రైతులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం లో మాహికో టీం టీపీఎం దేవేందర్ ఆర్గనైజర్ అమరేందర్ రెడ్డి సూపర్వైజర్ రజనీకాంత్ రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**భీమదేవరపల్లి జూన్ 5 (పీపుల్స్ డైరీ ) :** గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటిన సర్పంచ్, వార్డు సభ్యులు. భీమదేవరపల్లి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం భీమదేవరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల పెరుగుదలకు మొక్కలు నరకడం ఒక కారణమని, అందుకే ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెంచడం ద్వారానే స్వచ్ఛమైన గాలి, సకాల వర్షాలు సాధ్యమవుతాయని వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంచేందుకు గ్రామస్తులంతా సహకరించాలని ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య కోరారు. గ్రామపంచాయతీ ఆవరణలో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు



**భీమదేవరపల్లీ జూన్ 05 (పీపుల్స్ డైరీ ) :** రాబోయే వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం అసిస్టెంట్ లైన్ మెన్ సుధాకర్ తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రాబోయే రోజుల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.. అనంతరం విద్యుత్ తీగలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సమస్యలు వాటిల్లితే సమాచారం ఇవ్వాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్ హెల్పర్లు శివకృష్ణ, అనిల్ కుమార్, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయం లో బీజేపీ నాయకుని రక్త దానం



**మెట్ పల్లి జూన్ 5:(పీపుల్స్ డైరీ) :** మెట్ పల్లి పట్టణంలోని ప్ర యివేట్ హాస్పిటల్ లో చికి త్స పొందుతున్న లక్ష్మి అను మహిళకు అత్యవసర చికి త్స నిమిత్తం ఒ పాజిటివ్ ర క్తం ఎక్కించాలని డాక్టర్ చె ప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతు కుతూ రక్తదాతల అనుసం ధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్ పల్లి పట్టణానికి చెందిన సామజి క సేవకుడు, బీజేపీ నాయ కుడు,16వ వార్డు కౌన్సిలర్ అరిసె వనజ భర్త అరిసె ము రళి కి సమాచారం తెలుపగ మురళి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదా నం చేశారు. అరిసె మురళి ఇప్పటి వరకు 16సార్లు రక్త దానం చేసారని, మధ్యలో కొన్ని కారణాల వల్ల చెయ్య లేక పోయా అని, ఇక మీద ట ప్రతి 3నెలలకు ఒకసారి రక్తదానం చేస్తా అని తెలిపా రు. అత్యవసర సమయం లో రక్తదానం చేసి ప్రాణదా తగా నిలిచిన అరిసె ముర ళి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ బీజేపీ నా యకులు, యువజన సం ఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ప్రకృతివైపరీత్యాలు నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశం

- మాన్సూన్ (ప్రకృతివైపరీత్యాలు) కూడానేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్




**ఆర్మూర్, జూన్, 05( పీపుల్స్ డైరీ) :** మాన్సూన్ సీజన్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా విధులు నిర్వహించాలని శుక్రవారం నాడు పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాబోయే రోజులలో మాన్సూన్ సీజన్ను శ్రీశ్రీ మరియు వాగులు పొంగిపొర్లడం , రహదారులు దెబ్బతినడం , చెట్లు మరియు విద్యుత్ స్తంభాలు కూలిపోవ డం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీస్ శాఖ చేపట్టాల్సిన ముందస్తు చర్యలు , అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధాననం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ గారు కమిషనరేట్ పరిధిలోని అధికారు లతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలు , ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు , ప్రమాదకర వంతెనలు , వాగులు ,6 చెరువులు , కాలువలు , జలాశయాలు , పురాతన ఇండ్లు విరిగిపడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు , అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని , వరద నీటిలో ప్రజలు , వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని , లైఫ్ జాకెట్లు , రోపులు , టార్చిలైట్లు , పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ , కమ్యూనికేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో జిల్లా యంత్రాంగం , రెవెన్యూ , మున్సిపల్ , అగ్నిమాపక , వైద్య మరియు విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు , భద్రతా సూచనలు అందిం చాలని , తప్పుడు ప్రచారాలు మరియు వదం తులను వెంటనే ఖండిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని , అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసీపీలు శ్రీ ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ రెడ్డి , శ్రీ మల్లేష్ , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ అంజయ్య , పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ శ్రీ వీరయ్య , సీఐలు , ఎస్. హెచ్. ఓ లు మరియు ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి**



**మెట్ పల్లి జూన్ 5:(పీపుల్స్ డైరీ) :** మన చుట్టూ ఉన్న గాలి, నీ రు, నేల, చెట్లు మరియు వ న్యప్రాణులను సంరక్షించడ మే పర్యావరణ రక్షణ ఇది మన అందరి బాధ్యత అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అ న్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శు క్రవారం ఆమె మెట్ పల్లి కో ర్టు ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యం లో మొక్కలు నా టారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ పర్యావ రణ సమతౌల్యాన్ని కాపా డటానికి మొక్కలు నాట డంతో పాటూ కాలుష్య ని వారణకు భారత ప్రభుత్వం 'పర్యావరణ పరిరక్షణ చ ట్టం - 1986' తీసుకు వచ్చిం దన్నారు. మానవ మనుగ డకు, ఆరోగ్యకరమైన భవి ష్యత్తు కోసం పర్యావరణ రక్షణ అత్యంత ఆవశ్య కమని అన్నారు. నేడు కా లుష్యం, అడవుల నరికివేత వల్ల ప్రకృతి సమతౌల్యం దె బ్బతింటోందని దీనిని నివా రించడం ప్రతి ఒక్కరి బాధ్య త అన్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు అరుణ్ కుమార్, మౌనిక, చై తన్యశ్రీ, ప్రదీప్, మధుసూద న్, సాయిరాం, నవీన్ కుమా ర్, గణేష్, బార్ అసోసియే షన్ అధ్యక్షులు ఏలేటి రా మ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవా దులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కుమారం శ్రీనివాస్, గంద్ర ప్ర వీణ్ రావు, గడ్డం శంకర్ రె డ్డి, పోలకొండ దయాకర్ వ ర్మ, బోడ లక్ష్మణ్, బద్దం ల క్ష్మారెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, ప సునూరి సుదర్శన్, నేరెళ్ల శ్రీధర్, మన్నె గంగాధర్, బి గుల్లా శంకర్, నీరటి రమణ, తలారి రాజశేఖర్, ఆకుల సురక్ష, మామిడిపల్లి విజ యలక్ష్మి, కాజీపేట స్రవంతి, మాలేపు సంధ్యారాణి, మ రియు కోర్టు సిబ్బంది, పోలీ స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం



శ్రీ కాళహస్తి లో ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రధానం

**మెట్ పల్లి జూన్ 5:** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికారంగం ప్ర జలకు, ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా నిలు స్తోందని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షు డు కేశిరాజు రాంప్రసాద్ అ న్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి సం యుక్త ఆధ్వర్యంలో వార్షిక 'ఉత్తమ పాత్రికేయ పురస్కా ర' ప్రదానోత్సవం శుక్రవారం శ్రీకాళహస్తిలోని గంగా సదన్ లో అత్యంత వైభవంగా జరి గింది. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా విచ్చేసిన ఆం ధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన స లహాదారు మహమ్మద్ అ హ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దే వస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉ మ వెన్నం, జర్నలిస్ట్ బాశెట్టి హరీష్ కు 'ఉత్తమ పాత్రికే య పురస్కారాన్ని' అందజే సి ఘనంగా సత్కరించారు. సత్యనిష్ఠతో కూడిన జ ర్నలిజం అభినందనీయం ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాం ప్రసాద్ మాట్లాడుతూ సమా జంలోని అన్యాయాలను ఎండగడుతూ, ప్రజా సమ స్యలపై నిరంతరం కలం యోధులుగా పోరాడే పా త్రికేయుల సేవలు అమూ ల్యమైనవన్నారు. సత్య నిష్ఠ, ధైర్యం, నిబద్ధతలతో విధి నిర్వహణ చేస్తూ, స మాజ చైతన్యానికి తోడ్ప డుతున్న జర్నలిస్టులను గౌరవించుకోవడం ఎంతో ఆనందదాయకమని పే ర్కొన్నా రు. పురస్కార గ్రహీ తలకు అభిన ందనలు దేవస్థానం చైర్మన్ కొట్టే సా యి ప్రసాద్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అ హర్నిశలు శ్రమించే పాత్రి కేయుల బాధ్యత ఎంతో కీలకమైందని అన్నారు. అ వార్డు అందుకున్న బాశెట్టి హరీష్‌తో పాటు, ప్రతి ఏటా ఇలాంటి మంచి కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్న నిర్వా హకులను ఆయన ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి దిన పత్రిక సంపాదకులు నాం పల్లి శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, భాషాభిమా నులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం-తెలంగాణ అవమానాన్ని సహించబోం

**హుస్నాబాద్ జేఏసీ నేతలు**



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 5:** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రజలు, తెలంగాణ ఉద్యమాలను అవమానించేలా బీజేపీతో అటు వాటి అనుబంధ సంఘాల నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగ్గవని అన్నారు. సీపీఐ రాష్ట్ర నాయ కులు గడిపే మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాకవి గద్దర్‌ను అవమా నించే వ్యాఖ్యలను తెలంగాణ సమాజం సహించదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం నడిపించే ప్రయత్నాలు జరుగుతు న్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ఇటువంటి కుట్రలను తిప్పికొడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య, కోహెడ కొమురయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మండల జంపన్న, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, తొందూరి ఎల్లయ్య, జంగ విజయ, గూడ పద్మ, అక్బర్, పెట్టెం కుమారస్వామి, కొంగల రాంచంద్రరెడ్డి, రమేష్ యాదవ్, యాదగిరి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్, ఎదులాపురం తిరుపతి, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, లింగచారి, ఐలయ్య, భిక్షపతి, నిర్మల, మ్యాక రమేష్, మ్యాకల సమ్మయ్య, దుర్గం రవీందర్, లింగమూర్తి, రామక్క తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు..




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 5 :** హైదరాబాద్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హుస్నాబాద్ పురపాలక సంఘం ప్రతిష్టాత్మక "బెస్ట్ మున్సిపాలిటీ ఇన్ వేస్ట్ మేనేజ్‌మెంట్" అవార్డును అందుకుంది. "క్లైమేట్ యాక్షన్" థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా హుస్నాబాద్ పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, పర్యావరణ అధికారి రవికుమార్ అవార్డును స్వీకరించారు. పట్టణంలో ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం హుస్నాబాద్ పట్టణానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మెరుగైన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపడతామని అధికారులు తెలిపారు.

# తల్లి పేరు మీద మొక్కను నాటిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట. జూన్ 05పీపుల్స్ డైరీ :** ప్రధాని మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన, తల్లి పేరుతో చెట్లను నాటాలని మోడీ గారి పిలుపుమేరకు పర్యావరణ ఉద్యమం "అమ్మ పేరు మీద ఒక చెట్టు" ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లె ప్రాథమిక పాఠశాలలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో చెట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గారు ప్రారంభించి, మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశలోనే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భ ంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఆమె జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి రక్షించుకుంటే , అటు అమ్మకు గౌరవాన్ని , ఇటు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారు. ప్రధానంగా గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం లక్ష్యం గా ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని, ఆ దిశలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న గొప్ప సందర్భంలో ఉన్నామన్నారు. 2014 మే 26న మొదటిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి మూడో విడతగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.. ఈ సుదీర్ఘ పాలనా మైలురాయిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జూన్ 5 నుంచి 21 వరకు 17 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గణపతి, ఇంగ్లే ప్రభాకర్, ఉప్పుల రమేష్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్, ఆకుల పోచయ్య, తిరుపతి, మేడిపల్లి రమేష్, బొనగిరి ప్రణీత్, సింహాద్రి, రావుల ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, ఎండి నస్రుద్దీన్, ఎండి షఫీ, మట్ట పవన్, గుత్తికొండ రాంబాబు, చింతల ఐలయ్య, దాసు, గర్రెపల్లి నిరూప రాణి, చుక్కల గంగాభవాని, కేశ స్వరూప, అడువాల శ్రీధర్, ఆవుల తిరుపతి యాదవ్, శ్రీపాల్ రెడ్డి మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి, జూన్ 05:(పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.తెలంగాణ రాష్ట్ర మండలంలోని పలువురు నిరుపేద లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం అందించారు.అనారోగ్య కారణాల వల్ల వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న పలువురు బాధితులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు.ఈ నిధులకు సంబంధించిన చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి లబ్ధిదారులకు అందజేశారు.లబ్ధిదారులు మాచర్ల రజనీకాంత్: 60,000/-, పిట్టల శిరీష: 27,000/-, కొదురుపాక పోచయ్య: 25,000/-, జన్నారపు కుమార్ స్వామి: 20,000/-, పోలు లావణ్య:15,000/- చెక్కులను అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కొనియాడారు.తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన మంత్రికి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొజ్జపురి అశోక్, మాజీ మండల అధ్యక్షులు చదిట్టెంపల్లి ఐలయ్య,మాజీ సర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుపాటి గురువారెడ్డి, డబ్బా శంకర్, ఆదరి రవీందర్, చాగంటి వెంకటేశ్వర్లు, పచ్చునూరి కరుణాకర్, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

- **భూపాలపల్లి జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు-సీసీఎస్ ఎస్సై రమేష్,**



**భూపాలపల్లి జూన్ 05 పీపుల్స్ డైరీ :** రైతులను మోసం చేసే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్, ఆధ్వర్యంలో సీసీఎస్ ఎస్సై రమేష్ , ఆర్ఎస్ఐ రాజేష్ తో పాటు సిబ్బంది జిల్లాలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నకిలీ పత్తి విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాల నివారణపై దుకాణదా రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యంగా బి జి -3 వంటి నిషేధిత పత్తి విత్తనాల విక్రయం పూర్తిగా చట్టవిరుద్ధమని తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా నిషేధిత విత్తనాలు లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుని రెండేళ్ల వరకు జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లాలోని ప్రతి మండలంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులు కేవలం అధికారిక లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు లేదా నకిలీ ఎరువుల విక్రయాలపై ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.


# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- **ఎల్లంపేట మున్సిపాలిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు**



**ఎల్లంపేట, జూన్ 5(పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లంపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన, హరిత వాతావరణం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భ ంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ పర్యావరణ సమతు ల్యతను కాపాడడంలో, గాలి నాణ్యతను మెరుగు పరచడంలో, జీవ వైవిధ్యాన్ని సంరక్షించడంలో మరియు వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పట్టణాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు సహకరించాలని పిలుపు నిచ్చారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందిం చడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భావితరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.కృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం



**మేడ్చల్, జూన్ 5(పీపుల్స్ డైరీ) :** పేద కుటుంబాలకు ఆపన్నహస్తంగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి ద్వారా మొండి రాధకు రూ.60,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల ఆమె భర్త మొండి వీరేష్ ఇటీవల మరణించడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సహాయం అందించడం జరిగిందని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారిందని, అవసర సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ శ్రీరంగవరం వార్డు అధ్యక్షులు బిక్షపతి, దుబ్బ బాలేష్, అనిల్, హాజీమ్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని నాయకులు తెలిపారు.

# సమ్మర్ క్యాంప్ లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 05:** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం 99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను పురస్కరించుకొని, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని 25 గవర్నమెంట్ స్కూల్లలో శుక్రవారం సమ్మర్ క్యాంపు డిస్టిక్ ఎన్జిసి కోఆర్డినేటర్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులలో ముఖ్యంగా స్కూల్ చిల్డ్రన్స్ లో దాగి ఉన్న సృజనాత్మకతను, పర్యావరణ ఆలోచనలు, పర్యావరణం మీద ఆలోచన వెలికితీయడానికి ఎన్విరాన్మెంటల్ సాంగ్, ఎన్విరాన్మెంటల్ స్కిట్స్, ఎన్విరాన్మెంటల్ గ్రేమ్స్ పిల్లల మధ్య నిర్వహించడం జరిగింది. 25 స్కూళ్లలో స్కూటీని తర్వాత మూడు స్కూళ్లకు ఉత్తమ స్కూల్ సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ఇవ్వడం జరిగింది. ఆ పాఠశాలలు ఇవే.. తెలంగాణ మోడల్ స్కూల్ బెజ్జంకి, తెలంగాణ మోడల్ స్కూల్ ఇబ్రహీం నగర్, తెలంగాణ మోడల్ స్కూల్ హుస్నాబాద్ అక్కెనపల్లి సిద్దిపేట జిల్లాకు చెందినవి. శుక్రవారం పర్యావరణ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఈ మూడు స్కూళ్ల ప్రిన్సిపల్ కి కలెక్టర్ కట్టా హైమావతి సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ఇవ్వడం జరిగింది.

# రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా హేమలత, విజయలక్ష్మి

**హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ఆర్యవైశ్యులు...**





**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 5 :** తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాడిశెట్టి హేమలత, నార్ల విజయలక్ష్మి ఎన్నిక కావడం పట్ల జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చొల్లేటి లత, హుస్నాబాద్ ఆర్య వైశ్య యువజన విభాగం అధ్యక్షుడు కంభంపాటి సందీప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమలత, విజయలక్ష్మి ఆర్య వైశ్యుల సంక్షేమం, సంఘం అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సంఘం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ముందుండాలని సూచించారు. వీరిరువురు తమ పదవీకాలంలో సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా ఆర్య వైశ్య సమాజానికి మరింత గుర్తింపు తీసుకురావాలని కోరుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా రవాణా శాఖ అధికారిగా వెంకన్న



**భూపాలపల్లి జూన్ 05 పీపుల్స్ డైరీ :** జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఐడిఓసి కార్యాలయంలో కలిసి మొక్కను అందజేశారు. భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సంధాని జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందిస్తున్న వెంకన్నను భూపాలపల్లి జిల్లాకు నియమించారు. ములుగు జిల్లాన నుండి బదిలీపై వచ్చిన ఎంవిఐ శ్రీనివాస్ కూడా జిల్లా కలెక్టర్ కు మొక్కను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ తొక్కి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం పిలుపు**



**హుజురాబాద్, జూన్ 5: (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం) వేల్పుల రత్నం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ దూరాలకు ద్విచక్ర వాహనాలకు బదులుగా సైకిళ్లు ఉపయోగించడం ద్వారా ఇంధన పొదుపుతో పాటు కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు.ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ సంరక్షణకు సైకిల్ ప్రయాణం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇన్ స్టక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



**ఎల్కతుర్తి జూన్ 5 (పీపుల్స్ డైరి) :** మండల కేంద్రంలోని దండేపల్లి ప్రీ ప్రైమరి పాఠశాల లో ఇన్ స్టక్టర్, ఆయా, పోస్టులకు కాలిలను నియమించడం జరుగుతుంది అని మండల విద్యాధికారి చదువుల. సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు.ఇన్ స్టక్టర్ కు ఇంటర్ విద్యా అర్హత కలిగి ఉండాలి, ఆయా కు ఏడవ తరగతి అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 8 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అయన తెలిపారు.18 నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులని స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

# వడదెబ్బతో గొర్ల కాపరి మృతి




**సైదాపూర్ జూన్ 5 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరిక పల్లి గ్రామంలో తీవ్ర విషాదకర సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... పిల్లి తిరుపతి రాజవ్వ దంపతుల కుమారుడు పిల్లి శ్రీశైలం (29) రోజువారీగా గోర్లను మేపడానికి వెళ్లి తీవ్రమైన ఎండలో తిరుగుతూ గురువారం రోజున వడదెబ్బతో తీవ్ర అస్తవ్యస్తతో వాంతులు విరోచనాలతో కిందపడిపోగా వెంటనే మా గ్రామానికి చెందిన మా బంధువులను నా కుమారునికి వడదెబ్బకు గురైన విషయం వారితో తెలుపగా వెంటనే వారు ఆటోలో ఇంటికి తీసుకు రావాలని తెలుపగా వారు వెంటనే ఆటోలో నా కుమారుడిని ఇంటికి తీసుకువచ్చి తీవ్రమైన ఇబ్బందితో ఉండగా మేము వెంటనే 108 ఫోన్ చేయగా వారు వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించగా చేతికి వచ్చిన కొడుకు కళ్ళముందటనే వడదెబ్బతో విగత జీవిగా కనబడడంతో బోరున విలపించి తల్లిదండ్రుల దుఃఖ సాగరములో ఉన్నారు నా కుమారుని మృతి పై మాకు ఎలాంటి అనుమానాలు లేవని నా కుమారుడు వడదెబ్బతో మృతి చెందాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రి హుజురాబాద్ కు తరలించినట్లు ఎస్సై కొప్పుల స్వాతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు


# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్‌లో మొక్కలు నాటిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 05 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



**జగిత్యాల ప్రతినిధి, జూన్ 05 :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సుప్రభాత సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామున ఆలయ ఆవరణలో నిర్వహించిన సుప్రభాత సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆమె, అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, జగిత్యాల జిల్లా అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కలగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించగా, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్బంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనం కలగడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని, ప్రతి భక్తుడికి స్వామివారి అనుగ్రహం లభించాలని ఆకాంక్షించారు. శ్రీవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ దర్శన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందారు.


# పద్మశాలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**గూడూరు శ్రీనివాస్ తెలంగాణ పద్మశాలి ఫెడరేషన్ అధ్యక్షులు**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 05 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాలను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉన్నదనీ గూడూరు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో కుల సంఘాలకు ఫెడరేషన్ల ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని కాళ్ళకుంట్ల కాలనీ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సమావేశానికి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి గూడూరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి ముఖ్యంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా కుల సంఘాలతో చర్చించి ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తానని గూడూరు శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం ద్వారా అర్హులకు సంక్రమించే అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే సతీష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కాముని రాజేశం, ఇందిరానగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విట్టల్, కాళ్ళకుంట కాలనీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు స్వర్గం రమేష్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల బంధువులు హాజరైనారు.

# ఘనంగా మోదీ 12 సంవత్సరాల ప్రస్థాన వేడుకలు



**మేడ్చల్ జూన్ 5 (పీపుల్స్ డైరీ):** పచ్చదనం–పరిరక్షణే ధ్యేయంగా, దేశ పురోభివృద్ధిలో మైలురాయిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల ప్రస్థానం. మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ గుండ్లపోచంపల్లి 299వ డివిజన్ అధ్యక్షులు కావేరీ శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో దూసుకుపోవడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి ఆధారిత జీవన విధానానికి భారతదేశం ప్రపంచానికే దిక్సూచిగా నిలిచింది అన్నారు, వారి 12 సంవత్సరాల అద్భుత ప్రస్థానానికి గుర్తుగా, భావితరాలకు పచ్చని, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయం" అని కొనియాడారు. ప్రకృతిని రక్షించడం అంటే మనల్ని మనం రక్షించుకోవడమేనాని వారు తెలిపారు. నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జును, మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె కృష్ణ, చింతలపూడి రామారావు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అభిలాష్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గడప రాజుకు జాతీయ స్థాయి పూలే-అంబేద్కర్ అవార్డు 2026 ప్రదానం



**కరీంనగర్ జూన్ 5 (పీపుల్స్ డైరీ ) :** సామాజిక సేవా రంగంలో, విద్యార్థుల అభ్యున్నతికి, కార్మిక సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కరీంనగర్ జిల్లా రాయికల్ గ్రామానికి చెందిన గడప రాజుకు ప్రతిష్టాత్మక "మహాత్మా జ్యోతిరావు పూలే – జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అవార్డు 2026" లభించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, హైకోర్టు అడ్వకేట్ & లీగల్ అడ్వైజర్ బట్టు శ్రీనివాస్, ఆల్ ఇండియా ముస్లిం ఫోరం అధ్యక్షులు షేక్ ఇస్లామొద్దీన్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి రాజకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొన్నాల తిరుపతి, జిల్లా కోఆర్డినేటర్ మధు, జిల్లా అధ్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పొన్నాల శంకర్, కాల్వ మధు తదితరులు గడప రాజును శాలువాతో ఘనంగా సన్మానించి ఈ అవార్డును అందజేశారు. అవార్డు గ్రహీత గడప రాజు మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం తనపై సమాజం ఉంచిన బాధ్యతను గుర్తు చేసిందని భావోద్వేగంతో పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా (1994 నుండి నేటి వరకు) తాను చేసిన సామాజిక, విద్యా, కార్మిక సేవా ప్రస్థానాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తన సేవా ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడప రాజు సామజిక సేవ లో భాగంగా 1994లో రాయికల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా యూత్ సభ్యుల సమన్వయంతో రాయికల్ బస్టాండు నుండి ఎస్సీ కాలనీ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్కారు తుమ్మలను శ్రమదానంతో తొలగించారు. 1995లో అప్పటి సర్పంచ్ మెరుగు రాజిరెడ్డి కాలంలో ఎస్సీ కాలనీకి విద్యుత్ లైన్లు, వీధి దీపాల కోసం అప్పటి లైన్మెన్ కోడూరి వెంకటాద్రి పిలుపు మేరకు స్వయంగా విద్యుత్ స్తంభాలు ఎక్కి కాసారాలు ఫిట్ చేసి చీకట్లను చేదించారు. సింగపూర్ రాజేశ్వరరావు ఎంపీ నిధుల నుండి రాయికల్ పాత ఎస్సీ కాలనీ నుండి న్యూ ఎస్సీ కాలనీకి తాగునీటి పైప్‌లైన్ సాంక్షన్ కోసం గడిపె వీరయ్యతో కలిసి దరఖాస్తు చేసి, నిధులు సాధించి నీటి సౌకర్యం కల్పించారు. (1997-1998) లో కిలోమీటర్ దూరం నడవలేక ఇబ్బంది పడుతున్న ఎస్సీ కాలనీ విద్యార్థుల కోసం అప్పటి సర్పంచ్ ఊసకోయల ధనలక్ష్మితో మాట్లాడి, గడప నాగయ్య ఇంగ్లీషులో అధికారులకు పాఠశాల ఆవశ్యకతను వివరించగా... కాలనీలోనే ఖూజూ ప్రాథమిక పాఠశాల మంజూరైంది. (2003-2008): అప్పటి సర్పంచ్ ఊసకోయల రాఘవుల సహకారంతో ఎస్సీ కాలనీ వాసుల సమిష్టి కృషితో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించారు. అలాగే ఎస్సీ కాలనీ, తండాలకు 2 అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేయించి 2013 నుండి విజయవంతంగా నడిపిస్తున్నారు. నవంబర్ 19, 2019న తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ కమిటీ (TGPA) రాష్ట్ర అధ్యక్షులు జాన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంబాల ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ పల్లె సురేందర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా గడప రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (2020-2021) లో అప్పటి సీఆర్ఓ పచ్చునూరి సురేష్ సూచనలతో గురుకులాల మాజీ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ విద్యా విప్లవాన్ని ఊరూరా తీసుకెళ్లడానికి ఆటోకు ఫ్లెక్సీలు కట్టి విస్తృత ప్రచారం చేశారు. ఎంతోమంది పేద బిడ్డలను గురుకులాల్లో చేర్పించారు. ఢిల్లీ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులను కరోనా సమయంలో సైతం ఇళ్లకు వెళ్లి సన్మానించి ధైర్యాన్ని నింపారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ అభివృద్ధి: రుక్మాపూర్ గురుకులం పేరెంట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు, స్కూలుకు నిరంతర విద్యుత్ కోసం 'ఎక్స్‌ప్రెస్ పవర్ సప్లై' కావాలని మాసాబ్ ట్యాంక్ హెడ్ ఆఫీసులో శర్మ సార్‌ను కలిసి నిధులు సాధించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ వచ్చినప్పుడు తనకు సన్మానం వద్దని, స్కూల్ బిల్డింగ్‌కు కలర్స్ వేయాలని కోరి సాధించారు. పేరెంట్స్ నుండి 60 వేల రూపాయలు జమ చేసి సబ్‌మెర్సిబుల్ మోటార్ కొనిచ్చారు. ఇక్కడి చదువుల వల్లే విద్యార్థులు ఆర్మీ యుద్ధ పైలట్లుగా, ఆర్మీ ఆఫీసర్లుగా ఎంపికయ్యారు. అలుగునూర్ జూజు మౌలిక వసతులు (2022-2024): అలుగునూర్ జూజు పేరెంట్ కమిటీ చైర్మన్‌గా ఉంటూ విద్యార్థుల పరీక్షల కోసం రూ. 75,000 ఖర్చుతో జిరాక్స్ మిషన్, అసెంబ్లీ కోసం రూ. 1,800తో మైకులు కొనిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున 21 మంది మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గౌలిదొడ్డి జూజు అభివృద్ధి గౌలిదొడ్డిలో విద్యార్థులు చెట్ల కింద కూర్చుని చదువుకోవడానికి పేరెంట్ కమిటీ చైర్మన్ నెమలి రవికుమార్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయించారు. కార్మిక సంక్షేమం & ప్రొగ్రెసివ్ పేరెంట్స్ ...

# మేడ్చల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- **పర్యావరణ పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: నేతల పిలుపు**

**మేడ్చల్ జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మెడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో హై డెన్సిటీ ప్లాంటేషన్ డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. "ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం" అనే ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ థీమ్‌కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హమ్మద్ జిల్లా అటవీ అధికారి వేణు మాధవరావు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ఇతర జిల్లా అధికారులు, గీతిక ప్రణయ ఎన్‌జీఓ ప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. పచ్చదనం పెంపొందించడం, సహజ వనరులను కాపాడడం, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం కోసం ప్రతి పౌరుడు చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో భాగంగా అటవీ సంరక్షణ, అటవీకరణ, జీవవైవిధ్య పరిరక్షణ, అటవీ అభివృద్ధి రంగాల్లో శాఖ సాధించిన విజయాలను ప్రతిబింబించే ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లాలో అభివృద్ధి చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కుల రూపాంతరం, పట్టణ పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, ప్రజల ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాల మెరుగుదలకు అవి అందిస్తున్న సేవలను ఈ ప్రదర్శనలో వివరించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, హరిత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడంలో విశేష సేవలు అందించిన ఎన్‌జీఓ సభ్యులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేసి



సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అటవీ శాఖ చేపడుతున్న అటవీ సంరక్షణ, పచ్చదనం విస్తరణ, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవాలంటే సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, పచ్చని పరిశుభ్రమైన మరియు వాతావరణ మార్పులకు తట్టుకునే భవిష్యత్తు నిర్మాణం కోసం అందరూ కలిసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్

- **గౌరారం జగన్ గౌడ్**
- **జల్లి శైలజ హరినాథ్**

**మేడ్చల్, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 12 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవాల సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో "అమ్మ పేరిట ఒక్క మొక్క" (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం గత 12 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులు, జాతీయ భద్రత, మహిళా సాధికారత తదితర అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. దేశ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "అమ్మ పేరిట



ఒక్క మొక్క" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి ప్రకృతికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమ కో-కన్వీనర్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ నేటి సమాజానికి అత్యవసర అవసరమని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను అరికట్టాలంటే మొక్కల పెంపకం ఒక్కటే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీ గుప్త, బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, యువమోర్చా జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ దాసు, ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి మహేష్, కిసాన్ మోర్చా నాయకులు చీర్ల సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఉపాధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి, మహిళా మోర్చా నాయకులు మల్లాది హేమలత రెడ్డి, తోట అనిత, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శి డీ.సాయి, విష్ణు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు అవినాష్ చారి, బొజ్జ వంశీ రెడ్డి, వేముల సత్యనారాయణ రెడ్డి, జకట బాబు రాజు, చెరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌలికర్, కానుకంటి భరత్ వంజరి, మామిళ్ళ నర్సింగ్, అర్జున్, దగ్గు రాజు, సాదమని నరేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సైదాపూర్ రెవెన్యూ ఆఫీస్ లో అవినీతి తిమింగలం

- **ఏసీబీ దాడిలో పట్టుబడిన సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి**
- **ఒక్కసారి ఉల్కి పడ్డ తహాసిల్దార్ కార్యాలయం**

**సైదాపూర్ జూన్ 5 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల సర్వేయర్ యెక్కలదేవి కుమారస్వామి శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన చుంచు మహేందర్ అనే రైతుకు సైదాపూర్ మండలం గుండ్లపల్లి శివారులో ఉన్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిని సర్వే చేసి హద్దులు చూపించేందుకు సర్వేయర్ కుమారస్వామి రూ. 25 వేలు లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బాధితుడు మొదట రూ. 5,000 లను యూపీఐ ద్వారా చెల్లించగా, ఆ తర్వాత సర్వేయర్ తన ప్రైవేట్ అసిస్టెంట్ వంగా విహిత్ రెడ్డి ద్వారా మరో రూ. 10,000 తీసుకున్నారు. మిగిలిన రూ. 10,000 ఇవ్వాలని సర్వేయర్ ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా



ప్రణాళికతో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు వలపన్నారు. శుక్రవారం మండలంలోని సోమారం చౌరస్తా వద్ద సర్వేయర్ మరో ప్రైవేట్ అసిస్టెంట్ తీగల రాజేష్‌కు బాధితుడు ఆ 10000 రూపాయలు ఇస్తుండగా అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న కుమారస్వామి, రాజేష్ వద్ద నుంచి రసాయనాలు పూసిన నగదును స్వాధీనం చేసుకున్నారు. విధులను అనుచితంగా నిర్వర్తించిన ప్రధాన నిందితుడైన సర్వేయర్ కుమారస్వామితో పాటు లంచం వసూలు చేయడంలో అతనికి సహకరించిన ప్రైవేట్ వ్యక్తులు తీగల రాజేష్, వంగా విహిత్ రెడ్డిలను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వీరిని కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ ఎస్సైలు పూర్ణచందర్, నవీన్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు, భూముల సేవలు తదితర పనులు చేయడానికి ఏ ప్రభుత్వ అధికారి అయినా, సిబ్బంది అయినా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు సమాచారం అందించాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. అలాగే ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్/ట్విట్టర్ (@TelanganaACB) ఖాతాల ద్వారా కూడా సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లు, వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్‌కు భరోసా

## పర్యావరణ దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ సత్యశారద





**మట్టెవాడ, జూన్ 05 (పీపుల్స్ డైరీ):** ప్రకృతి సమస్త జీవరాశులకు జీవనాధారమని, ప్రకృతిని కాపాడితేనే అది మనలను కాపాడుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 10వ థీమ్ లో శుక్రవారం 5వ రోజున పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓ సిటీ నుండి జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థలచే ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ థీమ్ అయిన 'ప్రకృతి నుండి ప్రేరణ' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన ర్యాలీ అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా రోజుకు లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ జరుగు, దీని ప్రభావంతో వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. సునామీలు, క్లౌడ్‌బర్స్ట్‌లు, ఇతర విపత్తులు ప్రకృతిపై మానవ జోక్యం వల్లే ఎక్కువ అవుతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి సంప్రదాయ ఇంధనాలపై ఆధారపడకుండా గ్రీన్ హైడ్రోజన్ వంటి పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పూర్వం మన పూర్వీకుల జీవన విధానంలా మట్టి కుండలు, మట్టి పాత్రలు వంటి ప్రకృతి అనుకూల వస్తువులను మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించి జెండా ఊపి ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి నుంచి స్టీల్ బాటిల్స్ వెంట తీసుకురావడం వల్ల ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందని ప్లాస్టిక్ ను నియంత్రించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాలని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో జడ్పి సీఈఓ రామిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, రిటైర్డ్ డిఎఫ్ఓ పురుషోత్తం, ఎఫ్.ఆర్ఓ రాధిక, మండల పరశురాములు, వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ప్రతినిధులు, యోగా అసోసియేషన్, వాకర్ అసోసియేషన్, అటవీ శాఖ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

### ఐసా జిల్లా కార్యదర్శి సుజాత



**చిట్యాల, జూన్ 5(పీపుల్స్ డైరీ) :** జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు స్కూల్స్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా)జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బి సుజాత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కొన్ని స్కూల్స్ పేద ప్రజలను మోసం చేస్తు విద్యార్థులను ఆకర్షించే దానికోసం వారి ఫ్లెక్సీలలో హోర్డింగ్స్‌లో స్కూల్ పేర్లతో పాటు ఐఐటి జేఈఈ నీట్ సివిల్స్ మెడికల్ ఫౌండేషన్ లంటూ పదాలను ఉపయోగిస్తున్నారని వాటి పేరుమీద ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేయొచ్చని ధనార్జనే ధ్యేయంగా పేద ప్రజలను మోసం చేసేందుకు కొన్ని ప్రైవేట్ స్కూల్స్ వాటి స్వలాభాల కోసం నిబంధనలకు విరుద్ధంగా వీటిని ఉపయోగిస్తున్నా యని ఆరోపించారు. తక్షణమే అధికారులు ఈ పదాలతో పేర్లను ఉపయోగించుకుంటున్న ప్రైవేట్ స్కూల్స్ పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈనెలలో పాఠశాలలు ప్రారంభం అయ్యే లోపు జూన్ 12వ తారీకులోపు పదాలను తొలగిస్తూ పాంప్లెట్స్ గాని ఫ్లెక్సీలు గాని హోర్డింగ్స్ గాని లేకుండా చూసుకోవాలని లేనిపక్షంలో ఆ పేర్లను ఉపయోగిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ముందే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర స్వాతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలి



**కేసముద్రం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** మునిసిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో వేంచేసిన శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామిని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ మునిసిపల్ అధ్యక్షురాలు జ్యోతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించామని తెలిపారు. వచ్చే జూలై నెలలో జరగబోయే బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓలం మురళి, బచ్చు పరమేశ్వర్, కోయగూరి యాకుబ్ రెడ్డి, ఆలయ కమిటీ ధర్మకర్తలు ఓలం రాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఓలం కృష్ణుడు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరావు, నీలం దుర్గేష్, గుగులోతు దసురు నాయక్, చిన్న వెంకన్న, తరాల వీరేష్, సమ్మిగౌడ్, చీకటి వెంకట రామ నరసయ్య, బాణాల నాగరాజు, గుప్త వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నియమ నిబంధనల పట్ల డీలర్లకు అవగాహన సదస్సు



**కేసముద్రం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, జిల్లా పోలీసు అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి మహబూబాబాద్, సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో మండల స్థాయి పని బృందం ఆధ్వర్యంలో డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. వానాకాలం 2026-27 సీజన్‌కు డీలర్లను సమాయత్తం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు కేసముద్రం మండలంలోని విత్తన, ఎరువుల డీలర్లు హాజరయ్యారు. వ్యవసాయ అధికారి, కేసముద్రం తహసీల్దారు, ఉప పోలీసు అధికారి మాట్లాడుతూ వానాకాలం 2026-27 సీజన్‌లో డీలర్లు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు. విత్తనాలు, ఎరువుల పంపిణీపై అవగాహన కల్పించారు. ప్రతి విత్తన డీలరు ప్రభుత్వం అనుమతించిన సంస్థల విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, నిల్వ రిజిస్టర్లు, నిల్వ పలకలను సరిగ్గా నిర్వహించాలని సూచించారు. డీలర్లు ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే విత్తన చట్టం 1966 ప్రకారం, నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సోదరులు విత్తన అనుమతి కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా తెలియని వ్యక్తులు సంచరిస్తూ వదులు పత్తి, ముద్రలు లేని పత్తి విత్తనాలు, నిషేధిత జన్యు మార్పిడి బిటి 3 పత్తి విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖలకు తెలియజేయాలని సూచించారు. తెలియని వ్యక్తుల వద్ద విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావం వలన ఈ వర్షాకాలం సీజన్‌లో వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉన్నందున రైతు సోదరులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేయవద్దని కోరారు. పొడి దుక్కిలో విత్తనాలు వేయడం వలన విత్తన జన్యు స్వచ్ఛత లోపించి, మొలక శాతం తగ్గి దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. 60 మిల్లీమీటర్ల వర్షపాతం రెండుసార్లు నమోదైన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు కేసముద్రం గుండు వివేక్, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం వెంకన్న, కేసముద్రం స్టేషన్ ఉప పోలీసు అధికారి నరేష్, జిల్లా ఎరువుల సంఘం సమన్వయకర్త ఓలం రమేష్, మండలంలోని విత్తన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



**నల్లబెల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి గ్రామానికి చెందిన యువకుడు అల్లే ప్రశాంత్ (23) రైలు కింద పడి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు.. ప్రశాంత్ రైల్వే ట్రాక్ సమీపంలో ఉండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని, పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు బంధువులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అర్వనపల్లి క్వారీలో క్రిమినల్ పరిశోధన శాఖ తనిఖీలు



**కేసముద్రం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్వనపల్లి క్వారీలో శుక్రవారం క్రిమినల్ పరిశోధన శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్వారీలో అనుమతులు, లైసెన్సులు, పేలుడు పదార్థాల వినియోగం, కార్మికుల భద్రతా ప్రమాణాలు, పర్యావరణ నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు, రోజువారీ రిజిస్టర్లు, సిబ్బంది వివరాలను కూడా సేకరిం చారు. కొన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని క్రిమినల్ పరిశోధన శాఖ అధికారులు తెలిపారు. క్వారీలో పనిచేస్తున్న కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పర్యావరణానికి నష్టం కలిగించకుండా అన్ని నిబంధనలు పాటించాలని యాజమా న్యాన్ని అధికారులు ఆదేశించారు. తనిఖీలతో క్వారీ కార్యకలాపాలు కొంత సమయం పాటు నిలిచిపోయాయి. తనిఖీల వివరాలు తెలియడంతో స్థానికంగా ఆసక్తి నెలకొంది.

## గ్రామ కాంగ్రెస్ కమిటీలకు నూతన సారథులు



**నర్సింహులపేట, జూన్ 5(పీపుల్స్ డైరీ):** మండలంలోని జయపురం, గోపతండ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. జయపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చుక్క వెంకన్న, గోపతండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ్య ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను మండల కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వెన్నం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్ రోజు రాజశేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, అల్వాల శ్రీనివాస్, ఐలయ్య, నెలకుర్తి అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ చుక్క వేణు, చిర్ర సతీష్ గౌడ్, గడ్డి వెంకటరెడ్డి, మధు, యాకయ్య, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామమంటూ ప్రజలను మోసం చేస్తున్నారు...!

### 99 రోజుల పాలన సభపై ధర్మ సమాజ్ పార్టీ విమర్శలు



**గణపురం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** మైలారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ప్రజలను మభ్యపెట్టడానికేనని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కండె రవి విమర్శిం చారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం మైలారంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల పాలన సభలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పాల్గొని మైలారాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారని, అయితే గ్రామంలో నెలకొన్న అసలు సమస్యలపై మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు. మైలారం గుట్టలోని సుమారు 200 ఎకరాల రెవెన్యూ భూమి అక్రమ తవ్వకాలతో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్ తరాలకు మట్టి కూడా దొరకని దుస్థితి వస్తోందని ఆందో ళన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించామని సభలో చెప్పారని, వాస్తవానికి పాఠశాల నిర్మాణ పనులు మాత్రమే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపుపై ప్రభుత్వం మాట్లాడుతున్నప్పటికీ, మైలారంలోని పల్లె ప్రకృతి వనం నేడు నామరూపాలు కోల్పోయిందని విమర్శించారు. మైలారంలో ప్రతిపాదిస్తున్న 60 ఎకరాల పారిశ్రామిక పార్కు వల్ల ఉత్పత్తి అయ్యే వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. రూ.50 వేల కోట్లతో నిర్మించనున్న గోదామును ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా వెల్లడించలేదన్నారు.

## చిన్నారుల వికాసానికి అంగన్వాడీలు కీలకం : సర్పంచ్



**నర్సింహులపేట, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పెద్దనాగారం స్టేజ్ గ్రామపంచాయతీ పరిధిలోని హాజ్యా తండా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోనియా మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంతో పాటు ఆటపాటల ద్వారా చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుతున్నట్లు తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిబాబు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీకి స్వల్ప గాయాలు

**మొగుళ్లపల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** మొగుళ్లపల్లి మండలంలో ఉపాధి హామీ పనులు చేస్తుండగా. ప్రమాదవశాత్తు కూలీకి స్వల్ప గాయం అయింది. మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన గజ్జి ఐలయ్య శుక్రవారం మొట్లపల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఎడమ కాలు పాదానికి గడ్డపార తగిలి స్వల్ప గాయాలయ్యాయి గమనించిన ఫీల్డ్ అసిస్టెంట్ అంబాల సదానందం వెంటనే మొగుళ్లపల్లి ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఏపిఓకు సమాచారం అందించి. అధికారుల సూచన మేరకు. చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించి చికిత్స అందిస్తున్నారు.

## గంజాయి నిర్మూలనకు నర్సింహులపేటలో పోలీసుల యుద్ధం

### ప్రజలు...మీడియా...పోలీసులు...ఏకమైతేనే మత్తు మహమ్మారికి చెక్ : ఎస్ఐ బానోత్ వెంకన్న



**నర్సింహులపేట, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** నర్సింహులపేట మండలాన్ని గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ వినూత్న కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టి యువత భవిష్యత్తును కాపాడడమే లక్ష్యంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఎస్ఐ బానోత్ వెంకన్న ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలానికి 50 గంజాయి టెస్టింగ్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించిన వెంటనే అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి కేవలం పది నిమిషాల్లోనే గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్ధారించే సాంకేతిక సదుపాయం పోలీసులకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇకపై ప్రతి పోలీసు అధికారి వద్ద ఈ ప్రత్యేక కిట్లు ఉండనున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల బారిన పడుతున్న యువతను నేరస్థులుగా కాకుండా బాధితులుగా చూడాలని, వారిని డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. యువతను వ్యసనాల నుంచి రక్షించడం ద్వారా కుటుంబాలు, సమాజం, భవిష్యత్ తరాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. నర్సింహులపేటను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమని ఎస్ఐ వెంకన్న స్పష్టం చేశారు. జర్నలిస్టులు సమాజానికి కళ్లు, చెవుల్లాంటి వారని కొనియాడుతూ, గంజాయి నిర్మూలనలో మీడియా చైతన్యవంతమైన పాత్ర పోషించాలని కోరారు. ప్రజలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు పోలీస్ శాఖకు తోడ్పడితే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, వినియోగం లేదా అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే 8712656987 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. "గంజాయి రహిత నర్సింహులపేట -- ఆరోగ్యవంతమైన యువత -- సురక్షితమైన భవిష్యత్" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఎస్ఐ బానోత్ వెంకన్న పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్పై కొండాయిల్పల్లి మహిళల 'సమరం':

### సొంత ఖర్చులతో బట్ట సంచుల పంపిణీ!



**నల్లబెల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** "స్వచ్ఛ గ్రామం – సురక్షిత నీరు, గాలి" మరియు "మిషన్ లైఫ్" కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి మండలం కొండాయిల్ పల్లి గ్రామ పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సభ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎరుకల స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ఇళ్ల వద్దనే తడి, పొడి, హానికర మరియు పునర్వినియోగించదగిన నాలుగు రకాల చెత్తను విడివిడిగా వేరు చేసిలి పంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు. గాలి, నేల, నీరు కలుషితం కాకుండా చూడటం మనందరి బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఎస్.బి.ఎమ్ కో-ఆర్డినేటర్, శ్రీ లక్ష్మి వీఓ సభ్యులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (ఐూూ), ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటి స్థలాల భూమిని తనిఖీ చేసిన ఆర్డిఓ



**చిట్యాల, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట్రావుపల్లి సి లో సర్వే నెం 162, 166 ఎల్పిఎస్ భూమిని భూపాలపల్లి ఆర్డీవో మండల రెవెన్యూ అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీ చేసి సరిహద్దులను నిర్ధారించి ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం లేఅవుట్ తయారు చేయాలని అర్హులైన లబ్ధిదారులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వసంతరావు గిర్దావర్ రాజేందర్ సర్వేయర్ రామకృష్ణ నాయకులు ప్రజలు హాజరయ్యారు.





# అధికారం లేకున్నా పేదల పక్షానే కమ్యూనిస్టులు

## ఘనంగా ముగిసిన వరంగల్ జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు

**నల్లబెల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** అధికారం ఉన్నా, లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేసేది ఒక్క కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అధ్యక్షతన ఈ ముగింపు సభ జరిగింది. శిక్షణ శిబిరంలో 'భారత స్వాతంత్ర్య ఉద్యమం – సిపిఐ పాత్ర' అనే అంశంపై జితేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు బోధించారు.

పెట్టుబడిదారీ పార్టీల వల్ల భవిష్యత్ తరాలకు ద్రోహం

ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, ప్రపంచంలో పేద ప్రజలకు, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని గుర్తుచేశారు."దేశంలోని పెట్టుబడిదారీ పార్టీలు కేవలం అధికారం కోసమే పనిచేస్తాయి. అధికారం లేకపోతే అవి అంతరించిపోతాయి. కానీ, సూర్యచంద్రులు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది. పుడితే కమ్యూనిస్టుగా పుట్టాలి."పెట్టుబడిదారీ పార్టీల్లో కొనసాగుతున్న పేద, మధ్యతరగతి స్థానిక నాయకులు తమ సొంత సామాజిక వర్గాలకే ద్రోహం చేస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ వంటి జాలిలేని పార్టీల నాయకులు ప్రజల పన్నుల డబ్బుతో ధనవంతులుగా ఎదుగుతున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలలోని పేద, మధ్యతరగతి వర్గాలన్నీ కమ్యూనిస్టు పార్టీలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

### స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల త్యాగాలు అనన్యం

బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులను, వెనుకబడిన వర్గాలను ఏకం చేసింది సిపిఐ మాత్రమేనని కూనంనేని అన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ద్వారా వందలాది మిల్లు కార్మికుల సమ్మెలను ముందుండి నడిపించామని గుర్తుచేశారు. నిజాం నవాబు క్రూర పాలనకు, దేశ్ముఖ్ల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం భారత చరిత్రలోనే అతిపెద్ద రైతు విప్లవమన్నారు.

### ఘన సన్మానం.... వినతి పత్రం సమర్పణ

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు గాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును నల్లబెల్లి తెలంగాణ ఉద్యమకారులు ఆకుల సాంబరావు, పరికి కోర్నెల్, బట్టు సాంబయ్య, తంగెళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కార్మిక చట్టాలు అమలు చేస్తూ కనీస వేతనాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ జన్ను సుదర్శన్, మామిడి సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేనికి కార్మికులు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. బాషుమియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, కందిక చెన్నకేశవులు, బుస రవీందర్, జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు, ఎండి. అక్బర్ పాషా, యాకామ్రాచారి, జాన్ పాల్, సుంకరి భవాని, దామెర కృష్ణ, ఆరెల్లి రవి, గోవర్ధన చారి, జన్ను రవి, పరికరాల రమేష్, చిట్యాల సువర్ణ, బొడ్డుపల్లి సాయిలు, ఆరెల్లి ప్రభాకర్, సుధీర్, సాంబమూర్తి, వీరు నాయక్, గజవెల్లి చిరంజీవి, జన్ను రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క మొక్క నాటితే భవిష్యత్ తరాలకు గొప్ప బహుమతి ఇచ్చినట్టే

### సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉప సర్పంచ్ తుడుం రాజు



**శాయంపేట, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉప సర్పంచ్ తుడుం రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని తమ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. నేడు మనం నాటే ఒక్కొక్క మొక్క రేపటి తరానికి మనం ఇచ్చే ఆక్సిజన్ బహుమతి అని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ ఒక చెట్టు – ప్రతి గుండెకు స్వచ్ఛమైన ఊపిరి" అనే నినాదంతో ముందుకు సాగాలని, భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని హరిత తెలంగాణను అందించడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని కోరారు. చెట్టును నరకడం ఒక నిమిషం పెంచడం ఒక తరం అని తెలిపారు. అనంతరం పంచాయతీ సిబ్బంది నీళ్లు పోసి సంరక్షించే బాధ్యత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోర్రె రాజారామ్, ఫీల్డ్ అసిస్టెంట్ పెండెల కుమారస్వామి, వార్డ్ మెంబర్ పోతుగంటి ప్రమీల ,గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

## పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటి రక్షించండి

### ఎన్సిసి అధికారి గుండెల్ని రాజయ్య




**మొగుళ్ళపల్లి, జూన్ 5 (పీపుల్ డైరీ) :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా. మొక్కలను నాటండి వాటిని సంరక్షించండి అని ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య అన్నారు. పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కలనల్ సెంతిల్ రామదురై, పరిపాలనాధికారి కలనల్ రవి సునారే, ఆదేశానుసారం జడ్పీహెచ్ఎస్ మొగుళ్లపల్లి పాఠశాల ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో. ఎన్సిసి విద్యార్థులతో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ. ఓన్లీ వన్ ఎర్త్ ( ఒకే ఒక భూమి) అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటామని గాలి, నీరు ,నింగి, నిప్పు, నేలల వల్లనే మానవ మనుగడ సాధ్యమవుతుంది. వీటిలో ఏ ఒక్కటి లోపించిన మానవుడి జీవనం అస్తవ్యస్తమవుతుంది. భూమిపై వనరులు సక్రమంగానే ఉన్నవి అయితే మానవుల స్వార్థ రాజకీయ అనాలోచిత నిర్ణయాల వల్ల విచ్చలవిడిగా వినియోగిస్తున్న క్లోరో ఫ్లోరో,కార్బన్ రసాయనాల వల్ల ప్లాస్టిక్ వల్ల అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య దాహం వల్ల పంచభూతాలను కాలుష్యకారకంగా మారుస్తున్నాయి. ఉపరితల వనరులతో పాటుగా భూగర్భ జలాలు ఖనిజ సంపద విచక్షణ రహితంగా వాడకం వల్ల రానున్న రోజుల్లో కాలుష్యం పెరిగి సహజ వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కనబడుతున్నాయి. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకన్న, సిఆర్‌పి రాజయ్య, సిఆర్పి శ్రీనివాస్, అటెండర్ మజార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు జెడ్పీహెచ్ఎస్ పినపాక విద్యార్థిని ఎంపిక



**పినపాక, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** పినపాక మండలంలోని జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాలకు చెందిన విద్యార్థి కోణా ప్రతీకా చౌదరి జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం (ఎన్ఎంఎంఎస్) స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయింది .ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సాయం అందజేత



**చిట్యాల, జూన్ (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందినఎండి రజియా అనారోగ్యం కారణంగా చనిపోగా ఆమె కుమారుడు ఎండీ అక్బర్ యొక్క పదవ తరగతి స్నేహితులు వారి అమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మిత్రునికి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక భరోసాగా 14 వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ మిత్రులు మైదం శ్రీకాంత్ గుండా సురేష్ ముడతనపల్లి రాజు శ్రీపతి రమణ ఇనుగాల సాయికిరణ్ బంజర్ల ధనుష్ దుగ్యాల సందీప్ జెట్టి వెంకటేష్ చిలుముల కృష్ణ ఎండి ఫారుక్ పుల్యాల నగేష్ సరిగొమ్ముల మహేష్ కండే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో టాస్క్‌ఫోర్స్ దాడి

### కాలం చెల్లిన పురుగుమందుల స్వాధీనం.. యజమాని అరెస్ట్!


### రూ. 2.24 లక్షల విలువైన నిల్వలు సీజ్

**నల్లబెల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండలం రంగాపూర్ గ్రామంలోని 'విజయదుర్గ పురుగుమందుల దుకాణం'పై వరంగల్ టాస్కోర్స్ బృందం శనివారం మెరుపు దాడి నిర్వహించింది. నమ్మదగిన సమాచారం మేరకు టాస్కోర్స్ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో దుకాణ యజమాని గోనే రాంబాబు రైతులకు విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన భారీ మొత్తంలో కాలం చెల్లిన (ఎక్స్పైరీ అయిన) పురుగుమందులు, ఎరువులను అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా వీటిని నిల్వ ఉంచినట్లు నిర్ధారించుకొని, మొత్తం 2,24,982 విలువైన సరుకును అధికారులు స్వాధీనం (సీజ్) చేసుకున్నారు. అనంతరం దుకాణ యజమాని గోనే రాంబాబును టాస్కోర్స్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న పురుగుమందులు, ఎరువుల నిల్వలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నల్లబెల్లి పోలీసులకు అప్పగించినట్లు వరంగల్ టాస్కోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్ తెలిపారు. రైతులకు నకిలీ, కాలం చెల్లిన మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



**మొగుళ్లపల్లి, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. 2026-27 విద్యాసంవత్సరం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా ప్రధానోపధ్యాయురాలు చెన్న సరిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం మొట్లపల్లి గ్రామంతోపాటు కాసులపాడు, మొట్లపల్లి ఎస్సీ కాలనీలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ప్రధానోపధ్యాయురాలు చెన్న సరిత మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం. ముఖ్యంగా అంగన్‌వాడీ పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లోకి, ప్రాథమిక పాఠశాల పూర్తి చేసిన వారిని ఉన్నత పాఠశాలల్లోకి (సాఫీ మార్పిడి) పంపడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభు త్వ పాఠశాలల్లో ఇటీవల అందుబాటులోకి వచ్చిన స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సు ద్వా రా బోధన వంటి అంశాలను తల్లిదండ్రులకు వివరిస్తూ ఉపాధ్యాయులు మహేష్, శ్రీధర్, రమేష్, సునీత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉచిత పాఠ్యపుస్తకా లు, యూనిఫాంలు, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో పాటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులను విముక్తం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాతృ కమిటీలు, పూర్వ విద్యార్థులు, గ్రామ సభలు క్రియాశీలకంగా పాల్గొంటున్నారు.





# గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుపడాలి

## టీఏసీ సమావేశంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




**ఖమ్మం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ (బిఎస్ఎన్ఎల్) తన సేవలను మరింత వేగవంతం చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం అంతరాయం లేని సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ భవన్‌లో ఏర్పాటు చేసిన టెలికాం అడ్వైజరీ కమిటీ (టిఏసి) సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆయన సమీక్షించారు.

### సేవల్లో నాణ్యత పెరగాలి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా బీఎస్ఎన్ఎల్ సాంకేతికతను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రభుత్వ రంగ సంస్థగా సామాన్యులకు భరోసానిచ్చే సేవలను అందించడం మన బాధ్యత. బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరించడంతో పాటు, వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని సూచించారు.

### సమస్యల పరిష్కారమే లక్ష్యం

టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుల నుంచి పలు సూచనలను స్వీకరించాక సిగ్నల్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన కొత్త టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెట్‌వర్క్ విస్తరణలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

### సంస్థ బలోపేతం అందరి బాధ్యత

బీఎస్ఎన్ఎల్ పునరుజ్జీవనానికి అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి కస్టమర్ల నమ్మకాన్ని గెలవాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యంత తక్కువ ధరలో నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాసా వెంకటేశ్వర్లు, ఇమామ్ బాయ్, సత్యనారాయణ రెడ్డి, రంజిత్ నాయక్, కనకరాజు, మచ్చా రామారావు, రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి

**ఖమ్మం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కురాకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాధపాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపటపల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాసరావు, బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## ఇంచార్జ్ డిపిఆర్ఓకు జర్నలిస్టుల బృందం వినతి - టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఇన్చార్జి డిపిఆర్ఓ ఆయుబ్ ఖాన్‌ను టియుడబ్ల్యూజే (టిజే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్, రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్, సాయి, లింగయ్య, గౌరీ శంకర్ , రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఐఎఫ్టియు రాజకీయ తరగతులను జయప్రదం చేయండి




**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** జూన్ 10న ఇల్లెందులో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా రాజకీయ తరగతులు, జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని రొంపేడులో గ్రామపంచాయతీ బ్రిక్స్ కార్మికుల వద్ద కరపత్రల ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఈ రాజకీయ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. జాతీయ కార్మిక పోరాటాలు అంశం పై ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ కార్మిక పోరాటాలు అంశంపై ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం. శ్రీనివాస్, నాలుగు లేబర్ కోడ్‌ల అంశంపై ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య బోధిస్తారని అన్నారు. అనంతరం జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు.కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తొగర సామెల్, మంద శ్రీధర్, అజ్మీరా మంజి, బిచ్చ, కిషన్, బాలకృష్ణ రామకృష్ణ,రమాదేవి, పోషం గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్‌లో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. సందీప్, ఏఈ నవీన్, ఫిల్టర్ బెడ్ ఇన్‌చార్జి ఫయాజ్, తదితర పాల్గొన్నారు,



# ఖమ్మం జిల్లా కోర్టుల ప్రాంగణంలో వనమహోత్సవం

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపు



**ఖమ్మం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం జిల్లా కోర్టుల ప్రాంగణంలో హరితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, జిల్లా అటవీ శాఖ అధికారులు కలిసి మొక్కలు నాటారు. ఉదయం 10 గంటలకు జిల్లా అదనపు న్యాయమూర్తులు, జామ, మామిడి, ఉసిరి, మర్రి, రావి, కానుగ ఇతర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, పాల్గొన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదేవిదంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పరిధి రేంజర్, సిబ్బంది మొక్కలు నాటి ట్రీ గార్డులు, ఎరువులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తులు మాట్లాడుతూ... కాలుష్యం కోరలు చాస్తున్న నేటి కాలంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరం. 'మొక్కలు నాటుదాం- భవిష్యత్‌ను కాపాడుదాం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. మొక్క నాటడమే కాదు, అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలి. న్యాయ స్థానాలు న్యాయంతో పాటు పచ్చదనానికి కూడా నెలవు కావాలి" అని ఆకాంక్షించారు. అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ... తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పర్యావరణ దినోత్సవం వారోత్సవాలు జరగనున్నాయని తెలిపారు, ఈ ఏడాది జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లా కోర్టు వంటి ప్రభుత్వ కార్యాలయాలు ముందుకు రావడం శుభపరిణామం. నాటిన మొక్కలకు మూడు సంవత్సరాల పాటు అటవీ శాఖ సహకారం ఉంటుందని తెలిపారు.

# సింగరేణి పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి సంస్థను సింగరేణి ఉద్యోగుల చెమటను రక్తంగా మార్చి ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తూ సింగరేణి కాపాడుకున్న సందర్భం, ఇప్పుడు గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపి.



గెలిచిన సంఘాలను సంకలో పెట్టుకొని ఆడుతున్న జగన్నాటకంలో భాగమే ఈనాడు ఈ సింగరేణికి ఈ దుస్థితికి కారణం. జబ్బకు సంచి చేతిలో గులాబిజెండా పట్టుకొని కార్మికుల సమస్యలపై తరలిరావాలని, పిలుపునిచ్చారు. కార్మికుల అక్రమ డిస్మిస్ సమస్యల గురించి చర్చించుటకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్. అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి హాజరవుతారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇల్లందు ఏరియా. మాహమ్మద్ జాఫర్ హుస్సేన్, లలిత్ పాసి, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఏన్కూరు జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని టి ఎల్ పేట సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరిపారు. ఈ



సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలను విరివిగా నాటాలని, వాటిని కాపాడాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అంతం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మొక్కలను నాటడం, పెంచడం సామాజిక బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామా వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్ కే ఖాదర్ మియా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారులకు టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి



**ఖమ్మం, జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిఈఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపర్డెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడెడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్కులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిం దని, 2026-27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్కులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్, రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్, సాయి, లింగయ్య, గౌరీ శంకర్, రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ

**ఏన్కూరు జూన్ 5 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులోని సహకార సంఘ కార్యాలయంలో శుక్రవారం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులను పంపిణీ చేశారు. మండలానికి 300 క్వింటాళ్ళ జీలుగలు, 60 క్వింటాళ్ళ జనుములు, 30 క్వింటాళ్ళ పిల్లిపెసర విత్తనాలు వచ్చాయి. 50 శాతం సబ్సిడీపై వీటిని రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ లచ్చిరాం నాయక్, ఏవో నరసింహారావు, ఇన్‌చార్జ్ సీఈఓ ఎస్కె నాగుల్‌మీరా, ఏఎంసి మాజీ చైర్మన్ లాలు నాయక్, మేడ ధర్మారావు, నిమ్మల నాగేశ్వరరావు, భాష్ను నాయక్, తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com